తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 27 అక్టోబర్ 2025 | పేజీలు : 8

Follow :




## యాదాద్రి భువనగిరి జిల్లాలో గోపా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**భువనగిరి, అక్టోబర్26(జనంసాక్షి)**

పట్టణంలో నిజిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా గోపా సర్వ సభ్య సమావేశం జరిగింది. గోపా జిల్లా అధ్యక్షులు గా దంతూరి కుమార స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గా బొమ్మకంటి బాల రాజ్ గౌడ్ కోశాధికారి గా నల్లమాస ప్రవీణ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.గోప యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల కృష్ణ గౌడ్ , నారగోని కృష్ణయ్య గౌడ్, కాటేపల్లి ఉపేందర్ గౌడ్, చెక్కిళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్, ఉయ్యాల బిక్షమయ్య గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆగయ్య గౌడ్, నల్లమాస కుమార్ గౌడ్, బత్తిని శ్రీధర్ గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, నర్సింగ్ యమునా గౌడ్, కమిటీ ఈసీ మెంబర్స్ యమగాన్ని బుగ్గయ్య గౌడ్ రాయగిరి చంద్రయ్య గౌడ్, అనంతల వెంకన్న గౌడ్, ఎరకల నరేష్ గౌడ్, పాండాల మహేష్ గౌడ్ , ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గౌడ సంఘం నాయకులు, నల్లమాస మనోజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు.



## కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డికి నేడు సన్మానం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో నేటి సాయంత్రం తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార గ్రహీత సూర్యాపేట తాలూకా జన్మించిన ఆంగ్ల ఉపన్యాసకులు బైరెడ్డి కృష్ణారెడ్డికి మనం వికాస వేదిక తరపున సన్మానం చేయనున్నారు.కవి,రచయిత పెద్దిరెడ్డి గణేష్ పుట్టిన రోజు సందర్భంగా బైరెడ్డి కృష్ణారెడ్డికి సన్మాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఈ సభలో తెలుగు సాహితీ చరిత్రలో ఎన్నో మరపురాని ఘట్టాలను ఆవిష్కరించిన గాన గాత్రం ద్వితీయ ముద్రణను ఆవిష్కరించనున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగే ఈ సభలో పుప్పాల కృష్ణమూర్తి , సాగర్ల సత్తయ్య , పెరుమాళ్ళ ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, ఎబెల్ శశి, గొడితాల వెంకటేశ్వర్లు, శీల అవిలేను, పలువురు కవులు కళాకారులు,సుధా బ్యాంక్ పాలకవర్గం, సిబ్బంది పాల్గొంటారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నకిరేకంటి రాము

### రాష్ట్ర కమిటీ మెంబర్ గా బందెల బిక్షం






**రామన్నపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి):**

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకరేకంటి రాము, రాష్ట్ర కమిటీ మెంబర్ గా ఇస్కిల గ్రామానికి చెందిన బందెల భిక్షం ఎన్నికయ్యారు. మహబూబాద్ జిల్లా గార్ల మండలం లో ఈనెల 24,25 న జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ప్రతినిధులు రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆదివారం ఒక ప్రకటనలో వారు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి హాజరైన ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం నకిరేకంటి రాము యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొనే సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, సంక్షేమ ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశుద్ధ కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఏకతాటిపై సిఐటియు చేసే పోరాటాల్లో మమేకం కావాలని పిలుపునిచ్చారు.

## స్వాములకు అన్నదానం అభినందనీయం: సీఐ



**హాలియా, జనంసాక్షి: అక్టోబర్ 26:**

అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు 41 రోజులు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ జాగరణ సమితి ఆధ్వర్యంలో హాలియాలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్వాములందరికీ 41 రోజులు నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం చాలా విశేషమని ఇంతటి మహత్తర కార్యక్రమం నిర్వహించడానికి శ్రమిస్తున్న మేడేపల్లి మోహన్ రావు గురుస్వామిని ప్రత్యేకంగా ప్రశంసించార. స్వాములంతా అన్నదాన కార్యక్రమాన్ని క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సీఐ సతీష్ రెడ్డిని, అన్నదాత రామ్ రహీంలను నిర్వాహకులు శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో చిన్న రాములు, భాస్కర్ రెడ్డి, పరకాల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అయ్యప్ప, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే రోజుల్లో ఎంపీటీసీ సర్పంచ్ మున్సిపాలిటీలు

## కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది

### రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జాతీయ జెండా ఆవిష్కరణ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు

**భువనగిరి, అక్టోబర్ 26 (జనంసాక్షి)**



రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశానుసారం ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం 19 వ వార్డుఖిల్లా నగర్ లోజరిగింది. భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం పోరాటంలోసేవాదళ్ ముఖ్య పాత్ర వహించినారు సేవాదళ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ఎస్ హోర్డికర్ స్వతంత్ర పోరాటంలో గ్రామ గ్రామాన కత్తి, కర్రసాము ఎన్నో విద్యలు నేర్పించి ప్రజలు చైతన్యపరిచి పోరాట పటిష్ట బ్రిటిష్ వారిని తరిమికొట్టే విధంగా రచించినారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి అభివృద్ధి పరచుటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తయారు చేయుటలో సేవాదళ్ పాత్ర కీలకమైనది దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయుటలో సేవాదళ్ క్రియాశీలంగా పనిచేయాలి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యుడు ప్రియతమ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ ఇల్లు,ఉచిత రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం పది లక్షల ఆరోగ్యశ్రీ,రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలు అనేక రకాల సంక్షేమ పథకాలని ప్రజలకు చేరవేసులలో ముందుండి పనిచేయాలని అన్నారు.రాబోయే రోజుల్లో ఎంపీటీసీ సర్పంచ్ మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, సిరికొండశివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరినరసింహ, ఎండి అఖిల్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి అబ్బాస్, గుమ్మిడేల్లిరమేష్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ గ్రామ‌శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన పోలేపల్లి యాదయ్యకు సన్మానం



ఇటీవల గుర్రంపోడు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా ఎన్నికైన పోలేపల్లి యాదయ్యకు రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ పోలేపల్లి యాదయ్య రాజకీయాల్లో అంచెలు అంచెలుగా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలేపల్లి బిక్షమయ్య, లాలయ్య, లింగయ్య, సత్యం, సైదులు, సైదులు, మల్లేషు, రమేష్, రమేష్, యాదయ్య, ఆంజనేయులు, లింగస్వామి, శ్రీను, దుర్గరావు, మహేష్, లిగస్వామి, శేఖర్, భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రిదేవాలయాన్ని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

**పెనుబల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి)**



ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం నీలాద్రి దేవస్థానాన్ని ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా కలెక్టర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా దేవాలయ విశిష్టత,బైనీరు బండ విశిష్టతను తెలుసుకున్నారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాతృత్వ హృదయాల కోసం ఎదురు చూపు

## ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యుడు..

**బూర్గంపహాడ్ అక్టోబర్ 26 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధాతృత్వ హృదయం గల వ్యక్తులు స్పందించి తన ప్రాణాలను నిలబెట్టాలని నిరుపేద ఖాసీం వేడుకుంటున్నాడు. బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ఎస్.కె ఖాసీం (40) తీవ్రమైన అనారోగ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రి పాలై చికిత్స పొందుతున్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ధాతృత్వ హృదయులు స్పందించి ఆర్థిక సాయం అందించాలని కోరుతూ..

**'జనంసాక్షి' దిన పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం..**

అసలే నిరుపేద కుటుంబం ఆపై పేదరికం, 15 రోజుల క్రితమే ఒక కుమారుని కోల్పోయిన వారికి ఇంతలోనే అనారోగ్య సమస్యతో మరొక కుమారుడు ఎస్.కె ఖాసీం ఆసుపత్రి పాలయ్యాడు . బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ఇతడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి..... కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కిడ్నీ సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గుర య్యాడు. ఆసుపత్రికి వెళ్లిన అతడికి తీవ్రమైన కిడ్నీ సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధా రించారు. నాటి నుండి అతడిని కాపాడు కోవ డానికి కుటుంబ సభ్యులు నానా యాతనలు పడుతున్నారు. ఇప్పటికే అప్పులు తెచ్చి నాలుగు లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేశామని, అ యినా పరిస్థితి కుదుట పడలేదని బాధిత కుటుం బ సభ్యులు వాపోతున్నారు. ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఖాసీం ను కాపాడు కునేం దుకు మానవతా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని వేడుకుంటు న్నారు. ఆదివారం సైతం ఖాసీం తల్లి అతడిని కాపాడుకోవడానికి ఇంటింటికీ తిరిగి సహాయం అర్జిస్తున్నారు. ఈ దయనీయ హృదయ విదారక పరిస్థితిని చూసి పలువురు చలించిపోయారు. బాధితుల ఫోన్ పే, గూగుల్ పే నెం.**9959080973** కు సంప్రదించాలని కోరారు.





## బాధితునికి అండగా చేయూత ట్రస్ట్..

**బూర్గంపహాడ్ అక్టోబర్ 26 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం కి అనారోగ్య కారణంతో ఖమ్మం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో విషమ పరిస్థితులలో వైద్యం పొందుతున్న సమాచారాన్ని బాధితుడి కుటుంబ సభ్యులు మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారికి అందించటంతో స్పందించిన వారు వెంటనే ఆదివారం అంజనాపురం వారి నివాసానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. అతి నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం కోసం లక్షల్లో ఖర్చు అవుతుందన్న డాక్టర్లు తెలపడంతో కేవలం కూలి పనుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆ కుటుంబం ఇప్పటికే ఒక కుమారుడిని గత 15 రోజుల క్రితం కోల్పోవడం, మరో కుమారుడి అనారోగ్యంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో నిరుపేద కుటుంబం కావడంతో చేయూత ట్రస్ట్ 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ట్రస్ట్ సభ్యుడు అనీఫ్ వ్యక్తిగతంగా 2,000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, ట్రస్ట్ సభ్యులు శనగ మల్లేశ్వరరావు, మూల లక్ష్మీరెడ్డి, హొటల్ అనీఫ్, బిజ్జం వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి మైకు సెట్ బహుకరణ



**చింతపల్లి, అక్టోబర్ 26(జనంసాక్షి)** చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లోని శ్రీ శ్రీ కోదండ రామాలయం శ్రీ శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి గుడి దగ్గర గ్రామానికి చెందిన ఆంజనేయ స్వాములు శివ స్వాములు గుడి దగ్గర మైక్ సెట్ కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ కావాలని కోరగా వెంటనే స్పందించి పన్నెండు వేల రూపాయల తో ఆంప్ 2 మైక్ లు 2 హౌర్ న్ లు స్వాముల కోరిక మేరకు బహుకరణ చేశారు. అడగానే ఇప్పించినందుకు స్వాములు వెంకటయ్య గౌడ్ కి ధన్యవాదములు తెలిపారు.ఎవరు ఏ సహాయం కోసం అభ్యర్థించిన తను ఎక్కడ ఉన్న తనవంతు సహాయం చెయ్యాలనే ఆలోచన ఉన్న మీ సంకల్పానికి ధన్యవాదములు.



## దేవస్థానమునకు స్టీలు బల్లలు వితరణ

**అశ్వరావుపేట అక్టోబర్ 26,(జనంసాక్షి):** అశ్వరావుపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాజీ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు 10,000/– స్టీలు బల్లలు నిమిత్తం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమునకు ముత్తా సుమాకర్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్ రీజనల్ చైర్మన్ బోగవల్లి రాంబాబు దుబాగుంట్ల శ్రీను జల్లిపల్లి ఖాదర్ బాబు గారు సమయవంతుల సత్యనారాయణ స్వామి గుడివాడ సతీష్ కంచర్ల కిరణ్ కాకి రాము సీమకుర్తి సుబ్బారావు కలకోటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందు జంగయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చింతపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి)** చింతపల్లి మండలం వి3 న్యూస్ రిపోర్టర్ గోవిందు ప్రసాద్ తండ్రి గోవిందు జంగయ్య అనారోగ్యం కారణంతో ఐ సి యు లో గత 5రోజులుగా బి ఎన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు%డ%దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. జంగయ్య త్వరగా కోలుకోవాలని, భగవంతుని ఆశిస్సులు ఉంటాయని ఆయన ఆకాంక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసి కోటి రెడ్డి

**హాలియా, అక్టోబర్ 26 జనం సాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం పెద్ద దేవులపల్లి గ్రామంలో... చలకుర్తి మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ కార్యక్రమ ఆదివారం నిర్వహించగా ఎమ్మెల్సీ పాల్గొన్నారు.




## దివంగత నేత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహా ఆవిష్కరణ



**అక్టోబర్ 26,(జనంసాక్షి):** కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ త్రిపురారం మండలం, పెద్దదేవులపల్లి గ్రామం.. దివంగత నేత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, బాబురావ్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు పామోజు వెంకటా చారి, కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, జాటావత్ రవి నాయక్, నాయకులు కామెర్ల జానయ్య, గుండెబోయినా వెంకటేశ్వర్లు, అనుముల శ్రీనివాస్ రెడ్డి,బిక్షా నాయక్, అనుముల శ్యామ్ సుందర్ రెడ్డి,మజ్జిగపు వెంకట్ రెడ్డి, పులిజాల విష్ణు,నల్గొండ సుధాకర్, మెరుగు రామలింగయ్య,సురబి రాంబాబు, నడ్డి బాలరాజు యాదవ్, మండలి రవి కుమార్,జాలా పాపయ్య,మెండే సైదులు యాదవ్, దైద రవి, రామావత్ రవి నాయక్,కిషన్ నాయక్, బొమ్మి శెట్టి వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్,నడ్డి సత్యం,రాయన బోయనా వెంకన్న, దస్తగిరి, దోరెపల్లి కొండల్,నగిరి శ్రీను తదితర నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి పార్టీ పట్ల అంకితభావాన్ని,నాయకత్వ నైపుణ్యాన్ని ప్రశంసించారు.ప్రజాసేవా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుక్కాని మన్మధరెడ్డి, సాయిరెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట రెడ్డి,పాండురంగాచారి, గజ్జల వెంకటరెడ్డి, వంగవీటి శ్రీనివాసరావు, జమ్ము రమేష్, శంకర్, వినోద్, ఫణి నాయుడు, తాళ్ల నరేందర్ రెడ్డి,పృథ్వీ, గణేష్, నర్సింహా, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

